విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 15, అక్టోబరు 2025

కడప ఉక్కు పరిశ్రమ శంకుస్థాపనలకే పరిమితమా..!

నరేంద్ర మోడీ గో బ్యాక్

నల్లచొక్కాలు ధరించి ఏఐఎస్ఎఫ్ నిరసన

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హెూదా ప్రకటించకుండా రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్యాకేజీ ఇవ్వకుండా,కడప ఉక్కు పరిశ్రమ శంకుస్థాపనలకే పరిమితం చేసిన ప్రధాని నరేంద్రమోడీ కర్నూలు జిల్లా పర్యటనకు రావడాన్ని నిరసిస్తూ మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నల్లచొక్కాలు ధరించి గో బ్యాక్ నరేంద్ర మోడీ అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఏఐఎస్ఎఫ్ చేపట్టే నిరసనకు సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి పూర్తి మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని ఎన్నికలకు సమయంలో అప్పటి బిజెపి ప్రభుత్వంలో ఉన్న ఎం.వెంకయ్య నాయుడు తిరుపతి వెంకన్న సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హెూదా ఐదు సంవత్సరాలు సరిపోదు పదిహేను సంవత్సరాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, అప్పుడు చంద్రబాబునాయుడు కూడా ప్రత్యేక హెూదా ఎన్డీయే ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని రాష్ట్ర ప్రజలను నమ్మ బలికారన్నారు. ఎన్డీయే కేంద్రంలో మూడవ సారి అధికారం చేపట్టినా హామీలు మరిచాయని విమర్శించారు. నారా చంద్రబాబు నాయుడు 2019లో హెూదా కోసం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులతో రాజీనామా చేయించి ఎన్డీయేతో తెగతెంపులు చేసుకున్న విషయం తెలుసిందే. అయితే తిరిగి జతకట్టిన బాబు హెూదా, కడప ఉక్కు కర్మాగారం, రాయలసీమకు ప్యాకేజీ వంటివి ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తీసుకురా లేకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రస్తుతం ఎన్డీయే కేంద్రంలో అధికారంలో వుంది అంటే కేవలం ఏపి, బీహార్ రెండు రాష్ట్రాల ఎంపిక బలమేనని మీరు ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని లేక బయనా అని ప్రశ్నించారు. ఈనెల 16వ తేదీన రాయలసీమ జిల్లాలోని కర్నూలుకు నరేంద్ర మోడీ పర్యటనకు రావడానికి ఏఐఎస్ఎఫ్ పెద్దఎత్తున నిరసనలు చేపడుతుందని , దీన్ని ఏ శక్తి అడ్డుకోలేదన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కు పరిశ్రమ ప్రకటించిన ఇచ్చిన తర్వాత రాష్ట్రంలో అడుగుపెట్టాలని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హనుమంతు రాయుడు కుళాయి స్వామిలు మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికలలో చంద్రబాబు, జగన్ రెండు పార్టీలకు సంబంధించిన ఎంపీలు ఎన్డీఏ బలపర చిన ఉప రాష్ట్రపతి అభ్యర్థికి ఓటు వేయడమే ఉదాహరణని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహ, వెంకట్, నాయక్, వంశీ, మంజునాథ్, చందు జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమా మహేష్, పవన్, నవీన్, రాజు, నాని, అఫన్, పవన్, అశోక్, కార్తీక్, ఉమేష్, రోహన్, రాజేష్, ఇస్వంత్ పాల్గొన్నారు.

ఏపీని అభివృద్ధి చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-రాయదుర్గం: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలోని పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా ఇవ్వకుండా,రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా కడప ఉక్క పారిశ్రమ ప్రారంభించకుండా రాయలసీమ కర్నూల్ జిల్లాలో పర్యటిస్తున్న నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ నినదించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కు పరిశ్రమ విభజన హామీలను వెనకబడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకొని పది సంవత్సరాలు గడిచిన ఇంతవరకు పూర్తిస్థాయిలో నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మండిపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు వెనుకబడ్డ ఆంధ్రప్రదేశ్ను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్తూ రాష్ట్రాన్ని పూర్తిగా ప్రైవేటికరణ చేయడానికి పునుకుంటున్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటికరణ చేయబోమని స్పష్టమైన హామీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు చెప్పిన దాఖలాలు లేవన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా కార్మికులకు 10 గంటల పనితనాన్ని ఎవరి మెప్పు కోసం పెంచారని ప్రశ్నించారు. కార్మికుల హక్కులను కాల రాస్తున్నారు యువతకు ఈ రాష్ట్రానికి మోడీ చేసినది ఏమీ లేదన్నారు నరేంద్ర మోడీ గోబ్యాక్ అంటూ నినాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గం కోశాధికారి నాగయ్య ఉపా అధ్యక్షులు దినకర్ గంగాధర్ జూనైద్ అల్తాఫ్ శీన తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు

ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : విద్యుత్ ఉద్యోగుల కార్మికులకు అండగా వారు చేసే సమ్మెకు ఏఐటీయూసీ రాష్ట్ర వ్యాప్తంగా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి జె.రాజారెడ్డి అనంతపురంలో ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ కార్మికుల కోసం, సంస్థ పరిరక్షణకై ఉద్యోగుల సమస్యల పరిష్కారం అయ్యేవరకు వారు పోరాడే పోరాటంలో ముందుంటామని విద్యుత్ కార్మికుల సమస్యలు కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్, వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ ఇంప్లిమెంట్ చేసి గ్రేడ్.2 కార్మికులకు న్యాయం, పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించాలని, మెడికల్ పాలసీని వర్తింపజేయాలని, కాంట్రాక్టు కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ తదితర వాటిని పరిష్కారానికై దీర్ఘకాలంగా నిరంతరంగా పోరాటం చేస్తూంటే పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం విడ్డూరంగా వుందని ప్రతి ఎన్నికల సందర్భంగా హామీలు ఇవ్వడం, అధికారం చేపట్టగానే వారి సమస్యలు పెడచెవిన పెట్టడం ఆనవాయితీగా మార్చు కుంటున్నారని, సార్వత్రిక సమ్మె జయప్రదం చేయడం ద్వారా పాలకులకు సరైన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. వారు చేసే న్యాయమైన పోరాటాలకు ప్రజలు సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలని కోరారు.

వ్యవసాయ, కార్మిక సంఘాన్ని బలోపేతం చేయండి

సిపిఐ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవ రెడ్డి

విశాలాంధ్ర-కూడేరు : జిల్లాలో వ్యవసాయకార్మిక సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి వ్యవసాయ కార్మిక సభ్యులు కృషి సేయాలని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. బి.కేశవరెడ్డి అన్నారు మంగళవారం కూడేరు విగ్నేశ్వర కాలనీలో వ్యవసాయకార్మిక సంఘము తాలూకా సమావేశం. సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా బి.కేశవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 40.వేల సభ్యత్వ నమోదు సేయడానికి అక్టోబర్ 14నుంచి డిసెంబర్ 31.సభ్యత్వనమోదు కార్యక్రమం చేపట్టనున్నామని, వజ్రకరూరు. ఉరవకొండ విడపనకల్. మండలాల నుంచి 350 గ్రామాల్లో గ్రామ కమిటీ లు వేసి 4వేల సభ్యత్వం సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్లు తెలిపారు ఈసభ్యత్వ నమోదుకు ప్రతి ఒక్క వ్యవసాయ. కార్మికుడు సహకరించాలన్నారు. ప్రభుత్వం అమలు సేస్తున్న సూపర్ సిక్స్‌లో భాగంగా నిరు పేదలకు ఇళ్ల స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో. వ్యకాసం రాష్ట్ర కమిటీ సభ్యులు. నారాయణమ్మ, జిల్లా సహాయకార్యదర్శి బండారు శివ నియోజకవర్గ అధ్యక్షులు. మలరాయుడు. కార్యదర్శి చెన్నరాయుడు. మండల. అధ్యక్షులు టీ. రమణ. నాయకులు బొగ్గు వెంకటేష్. ఎస్.వెంకటేష్ చిన్న భీమన్న. దనరాజ్. ముత్యాలన్న వన్నూరమ్మ. వనజమ్మ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు తగదు

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: మాజీ మంత్రి జోగి రమేష్ పై చేస్తున్న అసత్య ఆరోపణలు తగవని జిల్లా ఈడిగ గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈడిగ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర గౌడ్, రాష్ట్ర నాయకులు ఆదినారాయణ గౌడ్, రేణుక యల్లమ్మ సొసైటీ అధ్యక్షులు నగేష్ గౌడ్, టిసిఎస్ ప్రెసిడెంట్ రఘురామయ్య గౌడ్, రామ్మోహన్ గౌడ్, శివానంద గౌడ్, చంద్ర గౌడ్, రమణ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతోందని, కల్తీ మద్యం అరికట్టమని తెలిపితే మాజీ మంత్రి జోగి రమేష్‌ని ఇబ్బంది పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. జనార్దన్‌రావు ఉద్దేశ పూర్వకంగానే మాజీ మంత్రి జోగి రమేష్ పేరు ప్రస్తావిస్తూ.. వీడియో రూపంగా చెబుతూ ఆయన్ను ఇబ్బంది పెట్టేందుకు ఇలా కుట్రపన్నారన్నారు.

జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1 రెడీ

విశాలాంధ్ర/అనంతపురం: నిరంతరం ప్రేక్షకులకు వినోదం అందిస్తూ రెండు దశాబ్దాలుగా విజయవంతంగా కొనసాగుతున్న ఛానల్ జీ తెలుగు. అచంచలమైన అంకితభావంతో అలరిస్తూ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీ తెలుగు ఎదుగుదల కొనసాగుతూనే ఉంది. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం 'వసుధైవ కుటుంబం' నేపథ్యంతో మరింత వైభవంగా జరుగనుంది. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1, రెడ్ కార్పెట్ పై బుల్లితెర తారలు, వెండితెర ప్రముఖుల సందడి అక్టోబర్ 10, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు, ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం మొదటి భాగం అక్టోబర్ 11, శనివారం సాయంత్రం 5 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుంది. జీ తెలుగు ఇరవై సంవత్సరాల ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా ఈ ఏడాది జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 వేడుక ఆసక్తికరంగా సాగనుంది. అక్టోబర్ 10, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రసారం కానున్న రెడ్ కార్పెట్ కార్యక్రమంలో అందంగా ముస్తాబైన టాలీవుడ్ తారలు, ప్రముఖులు, బుల్లితెర నటీనటులు, ప్రత్యేక అతిథులు సందడి చేయనున్నారు. అంగరంగ వైభవంగా జరగనున్న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ కార్యక్రమం మొదటి భాగానికి ఎనర్జిటిక్ యాంకర్స్ ప్రదీప్ మాచిరాజు-శ్రీముఖి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. ప్రదీప్ కామెడీ పంచ్‌లు, శ్రీముఖి ఆకట్టుకునే మాటల కలబోతతో ఈ కార్యక్రమం ఆహ్లాదభరితంగా సాగనుంది. జీ తెలుగు నటీనటులు తమ సీరియల్ కుటుంబాలతో కలిసి వేదికపైకి రావడంతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది.

గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

ప్రభుత్వ విప్, కాలవ శ్రీనివాసులు

విశాలాంధ్ర-గుమ్మగట్ట: రాష్ట్ర అభివృద్ధి దిశగా గూగుల్ క్లౌడ్ సంస్థ రాక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఏపీ అత్యధిక పెట్టుబడులను ఆకర్షించే రాష్ట్రంగా ఎదుగుతోందన్నారు.గత 12 నెలలుగా పట్టుదలగా కృషి చేసి, నేషనల్ పాలసీల్లో మార్పులు చేయించి, 2 లక్షల మందికి ఉపాధి కల్పించే రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి శ్రీ నారా లోకేష్ గారి కృషి అభినందనీయ మన్నారు.హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ రాకతో టెక్ రంగంలో జరిగిన విప్లవం ఎలా గేమ్‌చేంజర్ అయిందో, అలానే ఇప్పుడు గూగుల్ విశాఖపట్నంలో అడుగుపెడుతోందని, ఇది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అభివృద్ధికి గేమ్‌చేంజర్‌గా మారనుందన్నారు. గూగుల్ క్లౌడ్ సంస్థ 2 లక్షల మందికి ఉపాధి కల్పించడంతో పాటు రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు.

విశాఖపట్టణంలో స్థాపించబోయే దేశంలోని తొలి ఏఐ హబ్ ద్వారా వ్యవసాయం, వైద్యం, విద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయన్నారు. సముద్రగర్భ కేబుల్ వ్యవస్థతో విశాఖ అంతర్జాతీయ కనెక్టివిటీ కేంద్రంగా మారనుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి గర్వకారణమైన ఈ అభివృద్ధి అవకాశాన్ని వైసీపీ నేతలు అడ్డుకోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే విమర్శించారు. గూగుల్ రాకతో ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని తెలిపారు.

ఆర్గానిక్ ఇండియా అరకు ఇన్‌స్టంట్ కాఫీ విడుదల

విశాలాంధ్ర/అనంతపురం: టాటా ఉత్పత్తి అయిన ఆర్గానిక్ ఇండియా, ఇటీవల అరకు ఇన్‌స్టంట్ కాఫీని విడుదల చేసింది. ప్రీమియం 100% అరబికా కాఫీతో తయారు చేయబడిన సర్టిఫైడ్ ఆర్గానిక్ కాఫీ మిశ్రమం ఇది. అత్యంత సహజమైన అరకు వ్యాలీ భూముల నుండి తీసుకోబడిన ఈ ఉత్పత్తి నైతికంగా సాగు చేసిన సేంద్రీయ పదార్థాల వేడుక. పర్యావరణం, స్థానిక సమాజాలసాధికారత పట్ల బ్రాండ్ అచంచలమైన నిబద్ధతకు ఈ ఆవిష్కరణ ఒక నిదర్శనం. నిబద్ధతతో రూపొందిన ఈ ఇన్‌స్టంట్ కాఫీ కేవలం పానీయం కంటే ఎక్కువ - ఇది ప్రతి కప్పులో కలిపిన స్వచ్ఛత, స్థిరత్వం, సంస్కృతి మిశ్రమం. ఆర్గానిక్ ఇండియా అరకు కాఫీ 100% ప్రీమియం అరబికా బీన్స్‌తో తయారు చేయబడింది.

ఇది రుచికరమైన ఫ్రూటీ, చాక్లెట్ నోట్‌తో గొప్ప, మృదువైన సువాసనను అందిస్తుంది. అరకు లోయలో ఎత్తైన ప్రాంతాలు అంటే సుమారు 3000 అడుగుల ఎత్తులో పెరిగిన ఈ ఉత్పత్తి దాని విభిన్న మూలం నుండి దాని ప్రత్యేక గుర్తింపును పొందింది. ఈ ప్రాంతం సారవంతమైన నేల, చల్లని వాతావరణం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు ప్రకృతి, కాఫీ రెండింటినీ ఆరాధించే వారికి దీనిని ఒక ప్రత్యేకమైన ఎంపికగా చేస్తాయి. అరకు లోయ నుండి కాఫీని సేకరించడం ద్వారా, బ్రాండ్ ఉత్పత్తినిపెంచుతోంది. ఇది స్థానిక గిరిజన రైతులకు వారి గొప్ప వ్యవసాయ వారసత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా సంరక్షించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుందని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ప్యాకేజ్డ్ బేవరేజెస్, ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ దాస్ అని అన్నారు. ఈ ఉత్పత్తి 50 గ్రాముల ధర రూ.500. ఆర్గానిక్ ఇండియా వెబ్‌సైట్, అమెజాన్, ఆర్గానిక్ ఇండియా స్టోర్‌లతో సహా వివిధ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది.

పొగాకుకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-అనంతపురం: పొగాకుకు యువత దూరంగా ఉండాలని జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ బోయ శ్రీరాములు పేర్కొన్నారు. టోభాకో ఫ్రీ యూత్ కాంపెయిన్ 3.0 సందర్భంగా మంగళవారం పంతుల వారి కాలనీ రుద్రంపేట 2, అంగన్వాడి సెంటర్ పాఠశాల పరిసర ప్రాంతాల్లో జిల్లా పొగాకు నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేకంగా ప్రజలలో యువతకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా సిగరెట్టు ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి తెలియజేశారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటూ క్యాన్సర్ వంటి భయానిక వ్యాధులు రాకుండా నివారించుకోవాలన్నారు. అనంతరం పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రుద్రంపేట సచివాలయం 2 ఆరోగ్య సిబ్బంది, జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ శ్రీరాములు, పిహెచ్ఎన్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎంఎస్, ఆశ, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

రస్తా సమస్య పరిష్కరించిన ఎమ్మార్వో

విశాలాంధ్ర-శెట్టూరు: మండల పరిధిలో ములకలేడు రెవెన్యూ గ్రామం పొలం సర్వేనెంబర్ 995,999లో కనుకూరు గ్రామ రైతులు తిమ్మక్క సుమారు 8 మంది ఇతర రైతుల చాలా సంవత్సరాల నుంచి రైతులు పొలాలకు వెళ్లడానికి దారి లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను మండల తాసిల్దార్ ఈశ్వరమ్మ దృష్టికి రైతుకి తీసుకెళ్లడంతో మంగళవారం కనుకూరు గ్రామ రైతు పొలాలు పరిశీలించి రెండు వైపులా రైతులతో సమావేశం నిర్వహించి పొలాలకు వెళ్లే విధంగా అనుకూలంగా ఉండాలని సయోధ్య కుదిర్చారు. కార్యక్రమంలో ఆర్ ఐ, గౌతమ్ వీఆర్వో, గ్రామ సర్వేయర్ రైతులు పాల్గొన్నారు.

శుద్ధజలాన్ని సరఫరా చేయాలి

విశాలాంధ్ర-రాప్తాడు: వసతి గృహాలతోపాటు పాఠశాలలకు వచ్చిపోయే విద్యార్థులకు శుద్ధజలాన్ని సరఫరా చేయాలని ఎంపీడీఓ బి.విజయ లక్ష్మి సూచించారు. మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో తాగునీటిని పరిశీలించి పరీక్షలు చేయించారు. పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో కూడిన భోజనాన్ని వడ్డించాలన్నారు. అనంతరం మరుగుదొడ్లను పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులతో ప్రతిరోజు శుభ్రం చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ, కళాశాల సిబ్బంది, ఆర్.డబ్ల్యూ.ఎస్. జేఈ వరలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు దేవికారాణి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సమస్యలు పరిష్కరించండి

డిప్యూటీ ఎంపీడీవోకు పాఠకుల వినతి

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలో గ్రంథాలయ సమస్యలపై మంగళవారం పలువురు పాఠకులు గ్రంథాలయాధికారి కావేరితో కలిసి డిప్యూటీ ఎంపీడీవో శైలజ రాణిని కలిసి వివరించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాఠకుల ఇబ్బందులను గుర్తించి ఎంపీ రంగయ్య నిధులతో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించి ప్రారంభించారని అయితే చుట్టూ ప్రహరీ గోడ నిర్మించకపోవడంతో రాత్రి సమయంలో పలువురు గ్రంథాలయ పరిసరాల్లో మలమూత్ర విసర్జనలు చేస్తూ అపరిశుభ్రంగా మారుస్తున్నారని ఆ దుర్వాసనతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రంథాలయానికి ప్రహరీ గోడ నిర్మించడంతో పాటు, సరైన మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్తలు రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రిటైర్డ్ కండక్టర్ కే ఎల్ ఎన్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయుడు లక్ష్మీ నారాయణ, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యతో సమాజ అభివృద్ధి

విశాలాంధ్ర-ఉరవకొండ: బాలికల విద్యా సమాజ అభివృద్ధికి మూలాధారం అని సమాజ గమనాన్ని మహిళలు తీర్చదిద్దగలరని వజ్రకరూరు మండలం చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ తెలిపారు. మంగళవారం వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహంతుల్లా ధ్యక్షత వహించారు. సర్పంచ్ జగదీష్ మాట్లాడుతూ బాలికలు చదవడం వల్ల సమాజం ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని అంతేకాకుండా బాలికల పట్ల వివక్షత లేకుండా విద్యా ఉద్యోగ అవకాశాలలో సమాన అవకాశం ఉంటుందన్నారు. హెల్త్ఎడ్యుకేటర్ వేణు గోపాల్, హెల్త్ సూపర్వైజర్ విజయ్‌కుమార్, ఎంఎల్ హెచ్‌పి పావని, ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి, మహిళా సంరక్షణ కార్యదర్శి అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాంపుల్లయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని చింతలాయపల్లె గ్రామ సమీపంలోని ఆదానీ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసే చింతలాయపల్లె గ్రామ నివాసి ఎస్సి మాదిగ కులానికి చెందిన రాం పుల్లయ్య అదానీ సిమెంట్ ఫ్యాక్టరీలో విధులకు హాజరై ఈనెల 13వ తేదీ సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంపీ పుల్లయ్య, యాడికి మండల ఎంఆర్‌పీఎస్ నాయకులతో కలసి మంగళవారం రాంపుల్లయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం రాంపుల్లయ్య కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు న్యాయపోరాటం చేస్తామని తెలియజేశారు. నాయకులు జి.నరసింహులు, సూర్యుడు, కుళ్లాయప్ప, రామాంజనేయులు, చిన్న రాముడు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో మంగళవారం శ్రీ సాయి క్యాంపస్ సీఈఓ శ్రీరాములు, శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి, పిఆర్ఆర్ ఎంబీఏ కళాశాల డాక్టర్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో జీఎస్టీపై కళాశాల వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 200 మంది విద్యార్థిని విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొనగా ప్రతిభ కనబరిచిన 9 మందికి బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. పోటీలో పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. వక్తలు స్వరూప, వినోద్ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం రంగస్వామిరెడ్డి, మస్తాన్ వలి, పిఈటి రవికుమార్, యాగంటిశ్వరుడు పాల్గొన్నారు.

మేధో సంపత్తి నిలయంగా జేఎన్‌టీయూ

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : మేధో సంపత్తి నిర్మాణానికి నిలయంగా జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నిలుస్తుందని వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు పేర్కొన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయంలో అడ్వాన్సుడ్ గ్లోబల్ ఫౌండేషన్ క్యూ కోల్వేరెంట్స్ క్లార్వోయన్స్, జేఎన్టీయూ సంయుక్తంగా రెండు రోజులు అధ్యాపకులకు శిక్షణ తరగతులను వీసీ, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, డిఏపి డైరెక్టర్ ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, సిడాక్ ప్రాజెక్ట్ ఇంజనీరు దివ్యాన్ష్ శ్రినాలి, సిడాట్ ఆర్కా ముఖర్జీ జ్యోతి ప్రారంభించారు. ఉప కులపతి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న క్వాంటం టెక్నాలజీస్‌లో ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులకు విజ్ఞానాన్ని చేరువు చేస్తుందన్నారు. అడ్వెంట్ గ్లోబల్ ఫౌండేషన్ ఫ్యూచర్‌తో స్కిల్స్‌ను స్థాపించబోతున్నామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతర నిత్య విద్యార్థి, నూతన సాంకేతికతను విద్యార్థులకు పరిచయం చేయాలని పిలుపునిచ్చారు డీఏపీ ఆచార్య సత్యనారాయణ జేఎన్టీయూలో మొట్ట మొదటి సారిగా సిలబస్‌లో సబ్జెక్ట్‌ను చేర్చారన్నారు.

మొక్కజొన్నలో పంట కోత ప్రయోగాలు

విశాలాంధ్ర-పుట్లూరు: మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామ పొలాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి కాత్యాయిని ఆధ్వర్యంలో మొక్కజొన్న పంట సాగుచేసిన ఎన్. సులోచన రెడ్డి, ఎం.దివాకర్ రెడ్డి అనే రైతు పొలాలలో 5మీ పొడవు, 5మీ వెడల్పులో పంట కోత ప్రయోగాలు చేపట్టామన్నారు. ప్రయోగం1: 14.350 కేజీలు, ప్రయోగం2: 13.500 కేజీలు దిగుబడి వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి చిన్ననాగిరెడ్డి, ఎంపీఈఓ సుధా, రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని పుప్పాల తాండా గ్రామానికి చెందిన, తాడిపత్రి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుక్కే జయరాం నాయక్‌ను ఆ గ్రామ గిరిజన సోదరులు పూలదండ, శాలువాలతో మంగళవారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గిరిజనులులు మాట్లాడుతూ మండల కేంద్రానికి సుదూరంగా ఉన్న మా తాండ గ్రామ నివాసి, గిరిజనుల శ్రేయోభిలాషి జయరాం నాయక్‌పై గట్టి నమ్మకం ఉంచి ఇంతటి గురుతర బాధ్యత అప్పగించిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మా నాయక్, నల్లప్ప నాయక్ వెంకటేష్ నాయక్, శ్రీనివాసులు నాయక్, పొట్టిబాబు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ కార్యకర్త మృతి

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త వెలుగు సంస్థలో ఆనిమేటరుగా సుదీర్ఘంగా పనిచేసి పలు మన్ననలు పొందిన బెస్త కృష్ణమూర్తి(54) మంగళవారం గుండెపోటుకు గురై మృత్యువాత పడ్డారు, ముక్కుసూటి మనిషని పలువురు కొనియాడారు. బెస్త్ కృష్ణమూర్తి మృతికి పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వెలుగు సిబ్బంది, శింగనమల చెరువు మత్స్యకార కుటుంబాలు తమ ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు క్రియేటర్ కృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో గుంతకల్ లయిన్స్ క్లబ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య శ్రేయస్సు, వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు క్రియేటర్ కృష్ణ మాట్లాడుతూ చక్కటి ప్రణాళికతో, మానసిక ధైర్యంతో ప్రతిరోజు చదువుకుంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని తెలిపారు. దురలవాట్లుకు లోను కారాదని, చరవాణిని సాధ్యమైనంత వరకు తగ్గించాలని, తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల, సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని, చెడు స్నేహాలు, ర్యాష్ డ్రైవింగ్, సోషల్ మీడియా అంశాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. నేను బాగున్నాను అనే ఆలోచనే మనిషిని శక్తివంతం చేస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు అన్నారు. కార్యక్రమంలో లయిన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఏలూరు గోపాలకృష్ణ గుంతకల్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కాజా నవాబ్ సెక్రటరీ మహేశ్వర ట్రెజరర్ బాలాజీ, మధుమోహన్ పాల్గొన్నారు.

రెండేళ్లుగా ఆర్టీసీ బస్టాండు ద్వారం మూత..!!

రాకపోకలకు ఇబ్బందులు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఆర్టీసీ బస్టాండుకు ఇరువైపులా ద్వారాలు ఉంటే బస్సులు లోపలికి రావడానికి, వెలుపలికి వెళ్లడానికి సులువుగా ఉంటుంది. ఈ చిన్న ట్రిక్‌ను ఆర్టిసి అధికారులు రెండేళ్లుగా మర్చిపోయారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి కళ్యాణదుర్గం పర్యటన వచ్చిన నేపథ్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కు ధర్మవరం రోడ్డు వైపు ప్రధాన ద్వారాన్ని మూతవేశారు. అప్పట్లో భద్రత దృష్ట్యా ఇలా చేశారు. అయితే ముఖ్యమంత్రి పర్యటన తర్వాత ద్వారాన్ని తెరవాల్సి ఉంది. డిపో మేనేజర్ కానీ, ఇతర సిబ్బంది మూతపడిన ద్వారాన్ని తెరవడానికి తీరిక లేకుండా పోయింది. బస్సులు లోపలికి రావడానికి వెలపలికి వెళ్లడానికి ఒకే ద్వారం ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ధర్మవరం రోడ్డు వైపు ఉన్న ద్వారాన్ని పూర్తిస్థాయిలో తెరిచి బస్సుల రాకపోకలకు మార్గాన్ని సుగమం చేయాలని ఆర్టీసీ డ్రైవర్లు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఉత్తమ వ్యక్తిత్వ వికాస ట్రైనర్‌గా ఆదిలక్ష్మి బాయి

విశాలాంధ్ర-పెద్దవడుగూరు: లక్ష్మంపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పి.ఆదిలక్ష్మి బాయి ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ ఫౌండేషన్ వారు సికింద్రాబాద్ సోమాజిగూడలోని కత్రియ స్టార్ హెూటల్‌లో ఈనెల 11,12 తేదీలలో నిర్వహించిన రెండు రోజుల ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్‌లో పాల్గొని ఉత్తమ వ్యక్తిత్వ వికాస మోటివేషనల్ స్పీకర్‌గా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ సంస్థ ద్వారా ఆన్లైన్లో మూర్తిమత్వ వికాసం మోటివేషన్ అంశాలపై నెలరోజుల పాటు శిక్షణ పొందిన 241 బ్యాచ్ కు చెందిన 120 మంది ట్రైనర్లు పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ సంస్థ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు , ఐసిఐ ఇంటర్నేషనల్ బోర్డ్ మెంబర్ ఆదినారాయణ రెడ్డి, ఐసిఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరి చేతులమీదుగా సర్టిఫికెటు అందుకున్నారు.

చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దు

విశాలాంధ్ర-తాడిపత్రి: చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయొద్దండని మునిసిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డి ప్రజలకు సూచించారు. మంగళవారం పట్టణంలోని విజయనగర్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డి పర్యటిస్తూ ఉండగా విజయనగర్ కాలనీలోని రాముల గుడి ఎదురుగా రోడ్డు పక్కలో చెత్త ఉండడం జెసి. ప్రభాకర్ రెడ్డి గమనించాడు. దీంతో జెసి. ప్రభాకర్ రెడ్డి పరక చేత పట్టుకుని చెత్తను ఉడ్చాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ చెత్త వాహనాలు వచ్చినప్పుడు చెత్త వెయ్యాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వల్ల ప్రజలు తమ ఆరోగ్యాలు పాడై, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, చెత్త వేసిన వారిపై మున్సిపాలిటీ అధికారులు పెనాల్టీ వేస్తారని తెలియజేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా అవకతవకలపై సంతకాలు

విశాలాంధ్ర-కణేకల్లు: భారతదేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితాలో జరుగుతున్న అవకతవకలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి కనేకల్ పట్టణంలో విశేష స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గౌని ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు పాల్గొని తమ సంతకాలను చేసి దొంగ ఓట్లకు వ్యతిరేకంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఒక్కరోజులోనే వెయ్యికి పైగా ప్రజలు తమ సంతకాలు చేశారు. గౌని ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీకి విశేషంగా ఆదరణ లభిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో తుంబిగనూరు రాజేశేఖర్ రెడ్డి, గౌని రాఘవేంద్ర రెడ్డి, చెరువు దొడ్డి రాముడు, మహబూబ్ బాషా (మైనారిటీ నాయకుడు), ఆటో సలాం పాల్గొన్నారు.

అక్రమంగా టపాసులు విక్రయిస్తే చర్యలు తప్పవు

నిబంధనలు పాటించాలి : కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-పుట్టపర్తి : నిబంధనలు పాటించని టపాసుల విక్రయదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పి సతీష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న దీపావళి సందర్భంగా అనుమతులు పొందిన ప్రతి ఒక్కరూ టపాసులు నిల్వ ఉంచే ప్రాంతాలతో ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు, సూచనలు పాటిస్తూ షాప్‌లు ఏర్పాటు చేసుకొని టపాసులను విక్రయించాలని విక్రయ ఆదేశించారు. ఎక్కువగా క్రాకర్స్ నిల్వలు ఉంచిన, వాటిపై ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా లేదా అనే విషయమై పోలీసు అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడము జరుగుతుందన్నారు. దీపావళి టపాకాయలు విక్రయదారులు జనసంచారం ఉన్న ప్రదేశాలలో, ప్రజల నివాస ప్రాంతాలలో టపాకాయలు విక్రయించరాదని, ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే ప్రభుత్వ నిబందల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. బాణసంచా విక్రయ దారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను తపాకాల విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

సీపీఐ ఆధ్వర్యంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని ఎస్ రాయపురం గ్రామం లో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ కాటమయ్య, హనుమంతు,ముస్తాక్ అహ్మద్,లు ఎస్.రాయపురం గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ కార్యక్రమం చేపట్టి గ్రామంలో 50 మంది రైతులను రైతు సంఘంలో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అలాగే సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తూ రైతులపై కపట ప్రేమ చూపడం తప్ప వరగబెట్టిందేమీ లేదన్నారు దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది పాలకుల విధానాల ఫలితంగానే రైతులు బలవన్మ మరణానికి పాల్పడం జరుగుతుందని బడా పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ రైతులను గాలికి వదిలేసి రైతులకు మాత్రం అరచేతిలో స్వర్గం చూపిస్తున్నారన్నారు. పండించిన పంటలు గిట్టుబాటు ధరలు లేక నిరంతరము అప్పుల ఊబిలో కోరకపోయి రైతులు సంక్షోభంలో పడ్డారని పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తుల పారిశ్రామికవేత్తల రుణాలను 16 లక్షల కోట్లకు పైగా మాఫీ చేసిన మోడీ ప్రభుత్వం రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణమైన రుణాలను మాఫీ చేయడానికి మనసు ఒప్పుకోవడం లేదన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చిన నరేంద్ర మోడీకి రైతుల పట్ల ప్రేమ లేకపోవడం ఆశ్చర్యమేమి కాదని నరేంద్ర మోడీతో జతకట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో రైతులు మరిన్ని కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రంలో రైతులకు ఎరువులు కూడా సక్రమంగా అందించలేక యూరియాకు బదులు నానో యూరియా వాడమని ఉచిత సలహాలిచ్చి చేతులు దులుపు కున్నారన్నారు. పంటలు గిట్టుబాటు ధరలు లేక తాము పండించిన పంటలు బజార్లో పారబోస్తూ గగ్గోలు పెడుతున్న రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

ప్రధాని చేతుల మీదుగా రాఘవంపల్లి రైతు మహిళకు గౌరవం

విశాలాంధ్ర-ధర్మవరం/బత్తలపల్లి: ఢిల్లీలో ఇటీవల జరిగిన ప్రధాని ధన్ ధాన్య యోజన సహజ వ్యవసాయ ధ్రువపత్రం కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం రాఘవంపల్లి గ్రామానికి చెందిన సహజ వ్యవ సాయ రైతు మహిళ సాకే గంగమ్మ, అన్నమయ్య జిల్లాకు చెందిన సురం శ్రీదేవి తో కలిసి దేశ గర్వకారణమైన ఘనతను సాధించారు. ఈ సందర్భంగా వారు ప్రధాని మోడీ ని, భారతీయ సహజ వ్యవసాయ సంప్రదాయాన్ని ప్రతిబింబించే సామల చిత్రకళ, ఎద్దుల బండి ప్రతిరూపంతో సన్మానించారు. ఈ సత్కారం భారతదేశ సహజ వ్యవసాయ వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, సంప్రదాయాన్ని సంరక్షించే క్రమంలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ ప్రతినిధ్యం వహించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, గంగమ్మ ని అభినందిస్తూ - ప్రకృతి ముందుకు నడిపితే రైతులు ఎదుగుతారు, భారత్ అభివృద్ధి చెందుతుంది అని పేర్కొని, సహజ వ్యవసాయం పట్ల తన మద్దతును వ్యక్తం చేశారు. తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, రాఘవంపల్లి గ్రామానికి వెళ్లి గంగమ్మని స్వగృహంలో సన్మానించి, ఆమెను, మంత్రి సత్యకుమార్ యాదవ్ తో ఫోన్ ద్వారా మాట్లాడించారు.

మంత్రి సత్య కుమార్ యాదవ్, గంగమ్మకి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ - మీరు ధర్మవరం ప్రాంతానికి గర్వకారణం. మీరు చూపించిన సహజ వ్యవసాయ నిబద్ధత మరెందరికీ ప్రేరణ కావాలి అని తెలిపారు. త్వరలోనే మీ ఇంటికి స్వయంగా వస్తాను అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ - ధర్మవరం ప్రాంత రైతులు సహజ వ్యవసాయం దిశగా ముందుకు సాగడం ఆనందకర విషయం అని తెలిపారు. ప్రధాన మంత్రి మోడీ స్వయంగా ప్రశంసించిన గంగమ్మ వంటి రైతులు మన ప్రాంతానికి గౌరవాన్ని తెచ్చిపెడుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికునికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గౌరీ శంకర్ అనే భవన నిర్మాణ కార్మికునికి అనుకోకుండా ఇటీవల కరెంటు షాక్‌తో ఓ చేయి పూర్తిగా కాలిపోవడం జరిగింది. సమాచారాన్ని అందుకున్న సందా రాఘవ ఆ భవన కార్మికున్ని ఆదుకునేందుకు తనవంతుగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని వారు అందించారు. కులాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా తన దాతృత్వాన్ని చాటుకుంటూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మంచి గుర్తింపు పొందుతున్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో జింకా పురుషోత్తం, సాయి కృష్ణ, బేల్దారి మురళి, బిల్డర్ శరత్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని ముచ్చురామి గ్రామంలో ఇటీవల కొన్ని రోజులుగా జీర్ణోదారణ చేసిన ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవాలు భక్తిశ్రద్ధలతో భక్తాదులు ఆలయ కమిటీ వారు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలకు వెళ్లి ప్రత్యేక పూజలతో పాటు హోమాలను కూడా నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుస్తీ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన 'రూపా రాజా' విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం : కుస్తీ పోటీలలో పట్టణంలోని నాగులు గ్రామం వద్ద గల రూపా రాజా పిసిఎంఆర్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్, పాఠశాల డైరెక్టర్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరెస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో ఎన్టీఆర్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో ఈ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. అండర్ 14 విభాగంలో జి.యశ్వంత్, అండర్ 17 విభాగంలో మదన్, కార్తీక్, దిలీప్, జస్వంత్, లోహిత్, అండర్ 19 విభాగంలో అరుణ్ వశీకరణ జిల్లా స్థాయిలో జరిగిన కుస్తీ పోటీలలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. కుస్తీ కేవలం ఒక క్రీడా మాత్రమే కాదు, అది శారీరక మానసిక ధృఢత్వాన్ని పెంపొందించే ఒక కళ అని తెలిపారు. అనంతరం విద్యార్థులు అందర్నీ కూడా చైర్మన్, కరెస్పాండెంట్, డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

కేంద్ర, రాష్ట్ర పథకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలు పీఎం ఎస్బి వై, పిఎంజెజెబి వై అనే పథకాలపై మండల పరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆర్.పి.ఐ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఎం ఎస్ బి వై అనే పతకంలో వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలకే రెండు లక్షల రూపాయల ప్రమాదా బీమా లభిస్తుందని, ఈ పథకం 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసు గల బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. మీ తర్వాత మీ కుటుంబ సభ్యులకు బీమా సొమ్ము లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా పి ఎం జె జె బి వై పథకంలో వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలకే రెండు లక్షల రూపాయల జీవిత బీమా లభిస్తుందని, ఈ పథకం 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసుగల బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. దుర్ఘటన వైకల్యం కూడా ఈ బీమాలో ఉంటాయని తెలిపారు. పిఎంజెజెబివై 2 లక్షల రూపాయలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి ఎం ఎస్ బి వై) రూ.2 లక్షలు, రూపే కార్డు యాక్టివేషన్‌కు రూ.450లు చెల్లిస్తే రూ.2 లక్షలు మొత్తం వెలిసి రూ.6 లక్షలు వచ్చే అవకాశం ఉందన్నారు. మీ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఏపీ వైలో పింఛన్ పొందాలంటే ఎంత పెట్టుబడి పెట్టాల్సి ఉందన్న వివరాలను కూడా నెలవారీగా చెల్లించాల్సిన మొత్తాన్ని వివరించడం జరిగిందన్నారు.

మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా కోటీ సంతకాల సేకరణ

విశాలాంధ్ర-అగళి: కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న మెడికల్ కళాశాల ప్రైవేటికరణకు నిరసనగా కోటీ సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం చేపట్టారు.నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దుయ్యబట్టారు. సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ మహేంద్ర, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ కుమార్ అన్ని గ్రామ పంచాయతీల కన్వీనర్లు ముఖ్య నాయకులు , సింగల్ విండో మాజీ అధ్యక్షులు జయరామప్ప, సర్పంచులు ముద్ద రాజు, మాజీ జెడ్పిటిసిలు శివన్న, లక్ష్మమ్మ, హనుమంత రాయప్ప, కృష్ణప్ప, రామకృష్ణప్ప, బసవరాజు, వెంకటస్వామి రామన్న,మధు,ఎంపీటీసీ సభ్యులు మంజుల సతీష్, విమల సదానంద ఆరాధ్యా డ్రైవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలపై శిక్షణ

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో ఎఎస్ఓ భార్గవి,మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ రైతు సేవా కేంద్రం అధికారులకు పంటకోత ప్రయోగాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2025 కు సంబంధించిన ఈ పంట ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని,పంటవేసిన ప్రతి ఒక్క రైతులు వివరాలను పంట నమోదు ప్రక్రియలో పూర్తి చేయాలని అలా నమోదు చేయని అధికారులకు కఠినమైన చర్యలు తీసుకుంటామని రైతు సేవా కేంద్రం అధికారులకు తెలిపారు.పంటవేసి ఇంకా పంట నమోదు కానీ రైతులు ఎవరైనా ఉంటే అక్టోబర్ 20వ తేదీ లోపు రైతు సేవ కేంద్రం అధికారితో నమోదు చేయించుకోవాలని తెలిపారు. కరికెర సిసిగిరి తాళ్ళకెర రైతు సేవా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి భార్గవి పాల్గొన్నారు.

రుణాలు రికవరీ చేయిస్తాం..

విశాలాంధ్ర-రొళ్ల: మహిళా సంఘం సభ్యులు రుణాలను యానిమేటర్ ద్వారా రికవరీ చేయిస్తామని డి.ఆర్.డి.ఏ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అరుణ కుమారి తెలిపారు మండలంలోని జి.బి హళ్లి గ్రామంలో మంగళవారం ఆమె పర్యటించి సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు రుణాల రికవరీ బ్యాంక్ సిఐఎఫ్ శ్రీనిధి ఉన్నతి రుణాల వివరాలను పరిశీలించారు. యానిమేటర్ తిమ్మరాజును విచారణ చేపట్టి జె.కె మారుతి సంఘం నుండి 2.50లక్షలు వాడుకున్నట్లు గుర్తించి వారం లోపు నగదు చెల్లించాలని ఆదేశించారు.మిగిలిన సంఘాల లావాదేవీలను పూర్తిస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు చేపడతామన్నారు.ఈ వివరాలను పిడి గారికి నివేదిస్తున్నట్లు తెలిపారు.వీరి వెంట ఏపిఎం నాగరాజు,కోఆర్డినేటర్ లక్ష్మీకాంత్ సీసీలు భీమరాజు,రంగప్ప రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీరు వెళ్లడానికి వంక పరిశీలన

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని గుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర ప్రహరీ గోడకు ఆనుకొని గ్రామంలోని నీరు దిగువకు వెళ్లకుండా కొంతమంది కల్వర్టును మూసి వేయడం వలన ఆ కల్వర్టు వలన నీరు వెళ్లలేక నీరు నిల్వ ఉండడం వలన నీరంతా పాఠశాల ఆవరణలోకి మరియు వంట గదిలోకి రావడం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నా యని ప్రధానోపాధ్యాయులు నాగార్జునుడు అధికారులకు విన్నవించగా మంగళవారం తాసిల్దార్ స్వాతి వీఆర్వోలు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ తో కలిసి నీటి రాకను పోకడను పరిశీలించి కల్వర్టులను శుభ్రం చేసి నీరు పోవడానికి దారి చూపాలని రెవెన్యూ అధికారులకు తహసీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర-అమరాపురం : మండల కేంద్రంలోని అనిమేటర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిమలకు సోమవారం పాలాభిషేకం చేశారు. అనిమేటర్ల పని గడువు ప్రతి ఏటా మూడు సంవత్సరాల తర్వాత ముగిసేది కానీ అలాంటి గడువులు కూటమి ప్రభుత్వం తొలగించింది. దీంతో అని మీటర్లు, స్థానిక టీడీపీ నాయకులు, మండల మహిళా సమాఖ్య పద్మ, స్థానిక నాయకులు కన్వీనర్ కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి నాగరాజుయాదవ్ మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, టీడీపీ నాయకులు అనిమేటర్లు కలిసి పాలాభిషేకంచేశారు.

రాష్ట్రస్థాయిలో మెరిసిన బత్తలపల్లి విద్యార్థులు

-మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు సత్కారం

విశాలాంధ్ర-ధర్మవరం/బత్తలపల్లి: నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం జాన్సన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ ఉత్సం 2025 లో భాగంగా రాష్ట్రస్థాయి ప్రతిభా ఫైనల్ పోటీలు అక్టోబర్ 12న హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో బత్తలపల్లి మండలంలోని శ్రీ జ్యోతి హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభతో మెరిసారు. విద్యార్థి ఎం. ధరణి. సేవ్ గర్ల్ చైల్డ్, చరణ్.. సేవ్ బాయ్ చైల్డ్ అనే అంశాలపై ఆంగ్లంలో చేసిన ప్రేరణాత్మక ప్రసంగాలతో విజేతలుగా నిలిచి, రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. ఈ విజేతలకు భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు స్వయంగా మెడల్ ప్రదానం చేసి అభినందించారు.

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మంగళవారం బత్తలపల్లి మండలంలోని శ్రీ జ్యోతి హైస్కూల్‌ను సందర్శించి, విజేతలైన విద్యార్థులు ఎం.ధరణి, చరణ్, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ-విద్యార్థుల ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయికి తీసుకెళ్లిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం అభినందనీయులు. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎల్లప్పుడూ మంత్రి సత్యకుమార్ యాదవ్ నుండి అవసరమైన ప్రోత్సాహం, సహకారం లభిస్తూనే ఉంటుందని తెలిపారు. అలాగే మండలం కేంద్రంలోని ఎం.జె.పి పాఠశాలను కూడా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై, ఎదురవుతున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మధ్యలో కూర్చుని మధ్యాహ్నం భోజనం చేసి, వారిని ఆత్మీయంగా ఉత్సాహపరిచారు. ప్రతి విద్యార్థి మన భవిష్యత్తు. వారికి అందుబాటులో ఉన్న వసతులు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

విశాలాంధ్ర-హిందూపురం : తూముకుంట పంచాయతీలో, మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఎంపీడీవో ఆనంద్ ప్రసాద్, సర్పంచ్ రత్నమ్మ చిన్నవీరప్ప ఆధ్వర్యంలో ప్రజా ఆరోగ్య నిమిత్తం మంగళవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. సదరు కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇంజినీర్ హనుమేనాయక్, ఆర్ డబ్ల్యు ఎస్. ఇంజినీర్ వేణు, హౌసింగ్ డీఈ. శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ. నారాయణరెడ్డి పంచాయతీ కార్యదర్శి కెంచ రాయప్ప, ఫీల్డ్ అసిస్టెంట్. హరిత రాయబారులు, ఆరోగ్య సిబ్బంది, మహిళా సంఘా సభ్యులతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు అనర్థాలపై అవగాహన

విశాలాంధ్ర - నంబులపూలకుంట: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డా. కె. జంషీర్ ఆధ్వర్యంలో పొగాకు వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టొబాకో నోడల్ ఆఫీసర్ శమంతకమణి మాట్లాడుతూ, పొగాకు వాడకం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు వంటి తీవ్రమైన వ్యాధులు వస్తాయని విద్యార్థులకు వివరించారు.పొగాకు మానినప్పుడు కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్వో నాగలక్ష్మి, ఏ ఎన్ ఎం లు శంకరమ్మ, రాధాకుమారి, టీబీ సూపర్వైజర్ అక్కాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర - నంబులపూలకుంట: మండల పరిధిలోని బత్తినిగారిపల్లి గ్రామ సమీపంలోని పొలాల్లో పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్సై వలి బాషా తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, రహస్య సమాచారం ఆధారంగా పోలీసులు దాడి చేసి, పేక ముక్కలు, రూ 3005 నగదు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచ నున్నట్లు తెలిపారు. పేకాట, మద్యం, గంజాయి వంటి వ్యసనాలు గ్రామీణ సమాజంలో విస్తరిస్తూ కుటుంబాలనే దెబ్బతీస్తున్నాయని, రోజువారీ కూలీలు, చిన్న వ్యాపారులు ఈ మాయాజాలంలో పడిపోవడం వల్ల అప్పులు, కుటుంబ కలహాలు, ఆత్మహత్యలు వంటి దారుణాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. పోలీసులు తరచూ గ్రామాల్లోకి వెళ్లి అవగాహన కల్పిస్తున్న పేకాట సెంటర్లు రూపం మార్చుకుని మళ్లీ వెలుస్తుండటం ఆందోళనకర విషయం అని పేర్కొన్నారు. అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

కొల్లాపూరి మహాలక్ష్మికి జ్యోతుల ఉత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: గొట్టుగురికి గ్రామంలో మంగళవారం రత్నగిరి కొల్లాపూరి మహాలక్ష్మి దేవి అమ్మవారికి జ్యోతుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి దేవి ఉత్సవ విగ్రహాన్ని గ్రామస్థులు ఊరేగింపుగా తీసుకొచ్చి పట్టం కూర్చోబెట్టారు గ్రామానికి చెందిన మహిళలు వివిధ రకాల పూలమాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం మేళ తాళాలతో వాయిద్యాల నడుమ గ్రామంలో మహిళలు భక్తిశ్రద్ధలతో బియ్యం పిండితో చేసిన జ్యోతులను ఊరేగింపుగా తీసుకువచ్చి కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవారికి సమర్పించారు గ్రామంలో ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో సింగల్ విండో ప్రెసిడెంట్ దాసరెడ్డి,మండల కన్వీనర్ జీ.కే ఈరన్న కుంచిటిగా వక్కలిగా సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, యూనిట్ ఇంచార్జ్ హేమంత్ కుమార్, టీడీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసప్పపాళ్యం నాగరాజు పాల్గొన్నారు.

ధర్మవరం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని లోనికోట ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు స్వయంగా స్పందించారు. లోనికోట వార్డుకు వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. వార్డ్ ప్రజలతో మాట్లాడుతూ, వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కాల్వలను సకాలంలో శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోవడం, దుర్వాసన వ్యాప్తి వంటి సమస్యలను ప్రజలు వివరించారు. వెంటనే హరీష్ బాబు మున్సిపల్ అధికారులను టెలిఫోన్ ద్వారా సంప్రదించి, కాల్వల శుభ్రత పనులను తక్షణమే ప్రారంభించాలనీ, శానిటేషన్ విభాగం పర్యవేక్షణను నిత్యకృత్యంగా నిర్వహించాలనీ కోరారు. అలాగే విద్యుత్ విభాగం సిబ్బందికి దీపాల మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలనీ, పాడైన రోడ్లను తక్షణమే మరమ్మతు చేసి, అవసరమున్న చోట కొత్త రోడ్లు వేయడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని మున్సిపల్ ఇంజినీర్లకు సూచించారు. పట్టణ అభివృద్ధికి ప్రతి చిన్న అంశాన్నీ గమనిస్తూ చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. ప్రజల భాగస్వామ్యం తీసుకుంటామన్నారు. బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వన్నెతెచ్చిన బిఎస్సార్ పాఠశాల విద్యార్థినిలు..

ఫ్లోర్ బాల్ అంతర్జాతీయ పోటీలకు పది మంది చోటు

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరంలోని మునిసిపల్ పాఠశాలలో చదువు స్థాయిలోనే కాకుండా క్రీడా స్థాయిలో కూడా తాము ధీటుగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో భలా అని పట్టణంలోని సంజయ్ నగర్‌లో గల బిఎస్సార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు రుజువు చేశారు. ఫ్లోర్ బాల్ అంతర్జాతీయ పోటీలకు పదిమంది చోటు సంపాదించుకున్నారు. ఈ విషయం తెలిసిన ఆ రోజే పట్టణంలో భారీగా ర్యాలీ నిర్వహించి, మునిసిపల్ పాఠశాల ప్రతిభను ప్రజలకు తెలియజేశారు. పాఠశాలలో వసతులు అరకొరగా ఉన్నా కూడా చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి గుర్తింపును తెచ్చుకుంటున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు కనుముక్కల లక్ష్మీనారాయణ చెరువతో ఫ్లోర్ బాల్ క్రీడల్లో అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావడం మంత్రి ఇలాఖాలో జరగడం గర్వించదగ్గ విషయం తొలుత రాష్ట్రస్థాయి చెట్టులో ఎంపికై, అక్కడ తమ ప్రతిభను ప్రదర్శించి, జాతీయ స్థాయికి ఎంపికై, అక్కడ కూడా తమ సత్తా చాటి ఏకంగా సింగపూర్లో నవంబర్ నెలలో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఈ విద్యార్థినిలు సిద్ధమవుతున్నారు. అతి తక్కువ కాలంలోనే ఈ ఫ్లోర్ బాల్ క్రీడకు ప్రాధాన్యం బిఎస్సార్ మున్సిపల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రాధాన్యమిచ్చి బాలికలను ప్రోత్సహించడం జరిగింది. వ్యాయామ ఉపాధ్యాయుడు మూడు నెలలు లోనే బాలికలకు మంచి శిక్షణ ఇవ్వడం వల్లే నేడు సింగపూర్‌కు ఎంపిక కావడం జరిగింది. మరి ఈ పదిమంది విద్యార్థినీలు సింగపూర్ వెళ్లడానికి ఒక్కో బాలికకు రూ.2 లక్షల దాకా ఖర్చు అవుతుంది. ఇందులో భాగంగా ఫ్లోర్ బాల్ అసోసియేషన్ తరపున 50 వేల రూపాయలు ఇస్తారు. మిగిలిన మొత్తాన్ని తల్లిదండ్రులు లేదా దాతల సహకారంతో డబ్బులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. మరి ఈ విద్యార్థినీలకు సింగపూర్లో తమ ప్రతిభ చాటాలంటే ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. ఈనెల 30, 31వ తేదీలలో బాలికలు విజయవాడ వెళ్ళనున్నారు. వారంలో పది రోజులు పాటు ఢిల్లీలో ఫ్లోర్ బాల్ క్రీడల్లో శిక్షణ కూడా తీసుకోవడం జరుగుతుంది. పిఈటి కనుముక్కల లక్ష్మీనారాయణ కృషి ఎనలేని పాఠశాల ఉపాధ్యాయులు, హెడ్మాస్టరు తెలుపుతున్నారు. ఈ ఫ్లోర్ బాల్ క్రీడలకు కావలసిన ఆట వస్తువులు లేకపోవడంతో, పిఈటి తన సొంత ఖర్చులతో బ్యాట్లు బాలు ఇతర వస్తువులను కొనుగోలు చేసి తన ఉదారత్వాన్ని చాటుకున్నారు. సింగపూర్‌కు వీరు వెళ్లాలంటే దాతలు, పాఠశాల ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ, జిల్లా విద్యాశాఖ, కలెక్టరు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల యొక్క చేయూత ఎంతో అవసరం. వీరందరూ దాతృత్వాన్ని చాటుకుంటే బిఎస్సార్ బాలికలు సింగపూర్ లో కూడా విజయాన్ని సాధిస్తారని పలువురు క్రీడాకారులు తెలిపారు. చూడాలి క్రీడలకు స్పందన ఎలా ఉంటుందో.. సింగపూర్ కు ఎంపికైన వారి భవిష్యత్తు ఎలా ఉండొప్పుందో వేచి చూడాలి మరి!!.

కోడూరులో పల్లెబాట...

విశాలాంధ్ర-చిలమత్తూరు : మండల పరిధిలోని కోడూరు పంచాయతీ గ్రామంలో మంగళవారం నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, సర్పంచ్ మురళి, రిజ్వాన్, ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్స్ బేకరీ గంగాధర్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, హాజరై సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వీరితోపాటు నారాయణప్ప, పందిపర్తి గంగాధర్, మీసేవ సూరి, మాజీ ఎంపీటీసీ సూర్యనారాయణ, కృష్ణమూర్తి, రాజశేఖర్, నాగార్జున, వెంకటేష్, క్రిస్టప్ప, డీలర్ గంగాధర్, సురేష్, సతీష్, నరేష్,బాబు, హరీష్, సోము, లక్ష్మన్న తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 15, అక్టోబరు 2025

ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ఎదురుచూపులు..!

- 2500 మంది రైతులకు అందని పరికరాలు
- 12 నెలలుగా కాలయాపన, సిబ్బంది కొరతతో సతమతం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: వ్యవసాయం భారంగా మారిన నేపథ్యంలో అన్నదాతలు అడుగడుగునా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాధార పంటలు చేతికి అందక భూగర్భ జలం కోసం అన్వేషిస్తూ రైతులు బోరుబావులు తవ్వకుం టున్నారు. కళ్యాణదుర్గం సబ్ డివిజన్ పరిధిలో రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 2500 మంది రైతులు బోరు బావులు తవ్వకొని విద్యుత్ కనెక్షన్ల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. పెట్టుబడి పెట్టి బోరు బావులు తవ్వకొని వ్యవ సాయం చేయడానికి సన్నద్ధమవుతున్న నేపథ్యంలో ట్రాన్స్ఫార్మర్లు అందకపోవడంతో నానా అగచాట్లు పడుతున్నారు. సమీపంలోని రైతుల దగ్గర కనెక్షన్ తీసుకుని పంటలు పండించుకుందామంటే లో వోల్టేజ్ సమస్యతో సతమతమవుతున్నారు. దీనికి తోడు ట్రాన్స్కో సిబ్బంది అరకొరగా ఉండడంతో సమస్య ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కావడంలేదని అన్నదాతలు వాపోతున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏడుగురు ఏఈలు ఉండాల్సిన చోట నలుగురు మాత్రమే ఉన్నారు. మూడు ఖాళీలు ఉండటంతో ఇంచార్జ్ పాలన కొనసాగుతుంది. సెట్టూరు, కంబదూరు, కుందుర్పిమండలాల్లో రైతులు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఏఈలు అందుబాటులో ఉండడం లేదు. సీనియార్టీ ప్రకారం ట్రాన్స్ఫార్మర్లు అందిస్తున్నారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు డీడీలు చెల్లించిన వారికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పరికరాలు అందిస్తున్నారు. సుమారు 12 నెలలుగా ట్రాన్స్ఫార్మర్లు సరఫరా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కళ్యాణదుర్గం డివిజన్లో 2500 ట్రాన్స్ఫార్మర్లు అవసరం ఉందని ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు డి.ఈ. రాజశేఖర్ తెలిపారు. డీడీలు చెల్లించిన రైతులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని అయితే పరికరాలు సరఫరా కాకపోవడంతో రైతులకు అందడం లేదని ఆయన వివరించారు. సిబ్బంది కొరత కూడా ఉందని ఉన్నతాధికారులకు సమస్యను వివరించామని ఆయన తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కళ్యాణదుర్గం డివిజన్ రైతులకు ప్రభుత్వం నుండి ట్రాన్స్ఫార్మర్లు సకాలంలో అందించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

తల్లి, బిడ్డను కాపాడే బాధ్యత మనందరిదీ

- కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-పుట్టపర్తి: గర్భిణీలలో తల్లి బిడ్డను కాపాడే బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణీ డా ఫైరోజ బేగం మాతృ మరణాలకు సంబంధించిన అన్ని విషయాలపైన కూలంకుషంగా రివ్యూ నిర్వహించారు. జనవరి నుండి జూన్ వరకు జరిగిన రెండు మాతృ మరణాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గర్భవతికి ముఖ్యంగా ప్రమాద హెచ్చరికలు ప్రభావం కలిగిన గర్భవతికి ముందుగానే గుర్తించి పర్యవేక్షక సిబ్బంది నిఘా పెట్టి ప్రతి తల్లి, బిడ్డను కాపాడే బాధ్యత మన అందరి పైన ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదని, ఏ బిడ్డ జన్మిస్తూ మరణించకూడదని అనే సూక్తిని ప్రతి ఒక్కరు పాటిస్తూ మాతా శిశు మరణాల రేటును తగ్గించాలని డిఎం అండ్ హెచ్ఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసి హెచ్ ఎస్ డా విజయలక్ష్మి ,డా సురేష్ బాబు, ఐ.ఓ, డా.బాబా బుడెన్ డి.జి.ఓ, డా వెంకటేశ్వర్లు, పీడీయాట్రీసియన్, డిప్యూటీ డిఎంఎం హెచ్ వో లు మంజువాణి, నాగేంద్ర నాయక్, సునీల్ డా. చెన్నారెడ్డి, వీరమ్మ డి.పి.హెచ్. ఎన్.ఓ.మహేష్ 108 కో. ఆర్డినేటర్, పి.హెచ్.సి. వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఐ.సి.డి.ఎస్. సిబ్బంది, ఆశ కార్య కర్తలు, అంగన్వాడీ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిత యువత చేతిలోనే..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: దేశ భవిత యువత చేతిలోనే ఉందని డీన్ డా. దీపాంకర్ రాయ్ పేర్కొన్నారు. మిట్స్ లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం అమెరికన్ సొసైటీ ఆఫ్ శివలింగనీర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలనతో లక్ష్యాన్ని సాధించగలరని విద్యార్థులకు సూచించారు. ఇంటర్నెట్ షిప్, ప్లేస్మెంట్ అంశాలపై వివరించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ యెన్ విజయ్ కుమార్ నటేశన్, కోఆర్డినేటర్ ఆర్.బి.వినోద్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ కార్యాలయం తనిఖీ

విశాలాంధ్ర-గుమ్మగట్ట: జిల్లా కార్యనిర్వహణాధికారి శివ శంకర్ మండల పరిధిలోని 75 వీరాపురం గ్రామ సమీపంలో ఉన్న చెత్త నుండి సంపద సేకరణ కేంద్రాన్ని ఎస్ సి కాలనీలో మ్యాజిక్ డ్రైన్,యస్ డబ్ల్యు పిసి షెడ్డుని పరిశీలించారు. స్వచ్ఛతకు, పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని. మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోనేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజలకు తెలియజేశారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న ఇంటింటి చెత్తను సేకరించే విధానాన్ని తెలుసుకొని ఎంపిడిఓకు తగిన సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు వారు చేసిన పని ఫోటోలను అప్లోడ్ చేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ వెంట ఎంపిడిఓ జయరాములు, ఎంపీపీ భవాని, సర్పంచ్ నాగరాజు,పంచాయతీ కార్యదర్శి లింగరాజు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే తనయుడి పుట్టినరోజు వేడుకలు..

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని కోన రోడ్డులోని చవ్వా. అశ్వర్దమ్మ వృద్ధాశ్రమంలో తాడిపత్రి శాసనసభ్యులు జె.సి.అస్మిత్‌రెడ్డి తనయుడు జె.సి. దివాకర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా జె.సి. అభిమానులు, టీడీపీ నాయకులు వృద్ధులచే కేక్ కటింగ్ చేయించి అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు జె.సి.ధీర్ దివాకర్‌కు పెద్దల ఆశీస్సులు ఉండాలని ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని పెద్దలకు అన్నదానం నిర్వహించామన్నారు. ఆశ్రమంలోని వృద్ధులు మాట్లాడుతూ పుట్టిన రోజు జరుపుకుంటున్న తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి తనయుడు తాతగారి కంటే, నాన్నగారి కంటే ఎన్నో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో అన్నివేళలా సంతోషంగా ఉండాలని దేవున్ని ప్రార్థించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బాలయ్య, రామ మోహన్, సత్య టీడీపీ నాయకులు జేసీ అభిమానులు విశ్వం, శుభాన్, రామచంద్ర, గుండా నారాయణ స్వామి, గన్నేరమేష్, మాయకుంట్ల నారాయణ స్వామి, పాండు, చాంద్ బాషా, రవి, శివ కోటి, రాజశేఖర్, కార్తీక్, చందు,వెంకటాద్రి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకు..?

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ సమావేశంలో సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకని ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామని జడ్పిటిసి వేదాంతం నాగరత్నమ్మ, సాకే రామాంజనేయులు తెలిపారు. మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు మండలంలో ఉన్న ఆయా శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని సమావేశాలు జరిగిన అధికారులు కేవలం సమస్యలు రాసుకుంటారు తప్ప పరిష్కరించిన పాపనపోలేదన్నారు. చర్య లేకపోవడంతో కొందరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జడ్పీటీసీ ఉపాధ్యక్షురాలు నవరత్నమ్మ, తాహసిల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో మమతా దేవి, దుర్గం సర్పంచ్ రామాంజనే యులు, మండల సభ్యులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 18న రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకిస్తూ ఈనెల 18వ తేదీన ఉరవకొండలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ తెలిపారు. మంగళవారం ఉరవకొండలో రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రామప్ప నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం (పీపీపీ) చేయాలనే ప్రభుత్వ నిర్ణయం పూర్తిగా పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు, ప్రజలకు వ్యతిరేకమైన చర్య అని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం అయితే, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం అమలుకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారని పేర్కొన్నారు. ఈ కాలేజీలకు అనుబంధంగా ఉండే ఆసుపత్రులు కూడా ప్రైవేటు యాజమాన్యం చేతిలోకి వెళ్తే, పేదలకు అందుబాటులో ఉండే ఉచిత వైద్య సేవలు మరింత ఖరీదైనవిగా మారుతాయని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలని, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. 18న జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు హాజరయ్యి ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిజిహెచ్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగా గోపాల్, ముష్టూరు ఎర్రస్వామి, మాజీ ఎంపీపీ తిప్పయ్య ఓబన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రామంజి పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

సూపర్ జిఎస్టి 2.0-సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల పరిధిలో "సూపర్ జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్" అంశంపై మంగళవారం గుటూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో ప్రధాని రహదారి గుండ దుకాణదారులతో కలిసి జీఎస్టీ పై తగ్గింపు వ్యాపారాలు లావాదేవీలు అడిగి తెలుసుకుని ఖాతాదారులకు తగ్గించిన జిఎస్టి ప్రకారం వస్తువుల అమ్మాలని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలకు జీఎస్టీ తగ్గదలపై వివరాలు తెలియజేయడం, కరపత్రాల పంపిణీ, మరియు ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో మండల తాహసిల్దార్ స్వాతి, మండల టిడిపి పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, నారాయణ స్వామి, కేశవయ్య ,వెంకటరాముడు, రాంపురం శ్రీనివాసులు,కన్వీనర్ ఈశ్వర ప్రసాద్,, సింగల్ విండో అధ్యక్షులు పోతిరెడ్డి, డైరెక్టర్ ఆదిశేషు, రామకృష్ణ, సోము శేఖర్, ఏఈ నారాయణస్వామి, ఏపీఓ సంజీవరెడ్డి, తదితర నాయకులు మరియు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించిన వైసీపీ నేతలు..

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని రొళ్ల బస్టాండ్ ఆవరణంలో ఉన్న స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద మంగళవారం వైయస్సార్సీపి మండల కన్వీనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైకాపా నాయకులతో కలిసి డిజిటల్ బుక్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైకాపా కార్యకర్తల కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారని తెలిపారు.రొళ్ల మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏమైనా అన్యాయం జరిగితే ఎవరు అన్యాయం చేశారు వారి పేరుతో సహా వైఎస్ఆర్సిపి వెబ్సైట్ లోకి పోయి రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలను కోరడమైనదని.సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల ఉపాధ్యక్షుడు నాగేష్ గౌడు.ఎంపిటిసి జగదీష్,వైస్ సర్పంచ్ రవి, వైకాపా నాయకులు ఎర్రగుంటప్ప, సుబ్బన్న శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

జీఎస్టీ తగ్గింపుతో పారిశ్రామిక వృద్ధి..

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల కామర్స్ అధ్యాపకురాలు బి.షర్మిల రామయ్య

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జీఎస్టీతో పారిశ్రామిక వృద్ధి, వినియోగదారుల వృద్ధికి తోడ్పాటున అందిస్తుందని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల కామర్స్ అధ్యాపకురాలు బి. షర్మిల రామయ్య పేర్కొన్నారు. పివికెకె పీజీ కళాశాలలోని సెమినార్ హాల్లో జీఎస్టీ 2.0 రిఫార్మ్స్ పై అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపల్ డా.వై.మునికృష్ణారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్, కామర్స్ విభాగాధిపతి జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పారిశ్రామిక రంగంలో సవాళ్లు, జీఎస్టీ స్లాబులు, కామర్స్ రంగంలో ఉన్న ఉజ్వల్ అవకాశాలను ఎలా కైవసం చేసు కోవాలో అంశాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి.హరీష్, జి.దామోదర్ నాయుడు, ఎకనామిక్స్ విభాగధిపతి బి.దుర్గాప్రసాద్, మ్యాథమెటిక్స్ విభాగధిపతి పి.షేక్షావలి, కెమిస్ట్రీ లెక్చరర్ సి.హెచ్. సూర్యలక్ష్మి, ఎస్.ప్రత్యూష, బోటనీ లెక్చరర్ నీలుఫర్, కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ సాయి ప్రియ, ఇంగ్లీష్ లెక్చరర్ ఏ.వాణి, కెమిస్ట్రీ ల్యాబ్ అసిస్టెంట్ సూపర్వైజర్ జె.వెంకటరమణ, సిస్టం అడ్మిన్ ఏం.విజయ్‌కుమార్, క్లర్కు మురళీమోహన్, లైబ్రరీన్ సురేష్‌బాబు, అలిపిరా, జే.ముత్యాలప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని శ్రీనివాసపురంలో ఉన్న శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంలో జె.సి. ప్రభాకర్ రెడ్డి, భార్య ఉమాదేవి మనవడు, ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి, జెసి. నిఖిలారెడ్డి కుమారుడు జె.సి. దీర్ దివాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భూమా రవికుమార్ భార్య వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా నాగ రాగిణి కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమం వాసులు చిరంజీవి జెసి. దీర్ దివాకర్ రెడ్డికి ఆశీస్సులు ఇస్తూ, జెసి, భూమా ఇరువురి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యములు, అష్టైశ్వర్యములు, సిరి, సంపదలు, సుఖసంతోషాలు, ఉద్యోగ, వ్యాపార అభివృద్ధి జరగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో భూమా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్..

రూ.4,900ల నగదు స్వాధీనం

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని రావులచెరువు గ్రామంలోని గంగమ్మ గుడి వద్ద సోమవారం రాత్రి సమయంలో పేకాట ఆడుతున్న ముగ్గురు పేకాటరాయలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.4,900లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ కూడా అసాంఘిక కార్యకలాపాలకు వ్యసనం కారాదని, దీనివల్ల కుటుంబాలు నాశనమవుతాయని తెలిపారు. చట్టపరంగానే గ్రామ ప్రజలు జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గొడవలకు దూరంగా ఉండండి... రూరల్ సీఐ ప్రభాకర్:: గొడవలకు దూరంగా ఉండాలని రూరల్ సీఐ ప్రభాకర్ తెలిపారు. మండల పరిధిలోని ముచ్చురామి గ్రామంలో సమ గ్రామ ప్రజలతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సీఐ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కూడా గొడవలకు దూరంగా ఉండాలని, కలిసి మెలిసి జీవించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే మహిళా పోలీసులకు గాని, రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని పేకాటకు పూర్తిగా దూరంగా ఉండాలని తెలిపారు. కొత్త వ్యక్తులు గాని, కొత్త ద్విచక్ర వాహనాలు గాని అనుమానంగా కనిపిస్తే వెలివెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

29న ఎంపీపీ,వైస్ ఎంపీపీల అవిశ్వాస తీర్మానం

ఎంపీటీసీలకు నోటీసులు జారీ..

విశాలాంధ్ర-రొళ్ల: ఎంపీపీ,వైస్ ఎంపీపీల అవిశ్వాస తీర్మానానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 29న ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తునట్లు ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి తెలిపారు ఇందుకు సంబందించిన నోటీసులను మండలంలోని 10 మంది ఎంపీటీసీలకు అధికారులు అందించారు ఎంపీపీ,వైస్ ఎంపీపీలను పదవి నుంచి తప్పించడానికి అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టాలని ఈనెల 7,8 తేదీల్లో జిల్లా జాయింట్ కలెక్టర్,ఆర్.డి.ఓ,జిల్లా పరిషత్ సిఇఓ,స్థానిక ఎంపీడీఓ లకు మండలంలోని 8 ఎంపీటీసీలు వినతిపత్రం ఇచ్చిన విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఆర్.డి.ఓ ఆనంద్ కుమార్ ఉత్తర్వులు మేరకు ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని 10 మందికి ఎఓ ప్రసాద్,ఈ.ఓ.ఆర్.డి శ్రీనాథ్ నోటీసులు అందించారు.మొత్తం 11 మంది ఎంపీటీసీలుండగా ఎంపీపీ కవిత విజయరంగేగౌడు మాత్రం నోటీసు అందుకోలేనట్లు తెలుస్తోంది...

కొల్లాపురం మహాలక్ష్మి అమ్మవారి జాతర ఉత్సవం

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కె.ఎన్. పల్లి గ్రామంలో వెలసిన శ్రీ కొల్లాపుర మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించి కుంకుమార్చన, పాలాభిషేకం నెయ్యి అభిషేకం, ఇత్యాది పూజలు ఘనంగా జరిగాయి. అనంతరం గ్రామంలోని మహిళలు పూల హారతులను అమ్మవారికి నైవేద్యం సమర్పించి ముక్కు బడి తీర్చుకున్నారు. మరి ముఖ్యంగా శ్రీ కొల్లాపూర్ మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం 50 సంవత్సరాల కింద జరిగిందని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బంధుమిత్రులతో కె.ఎన్. పల్లి గ్రామం జనసంద్రం అయింది.ఈ జాతర మహోత్సవం కార్యక్రమానికి ఎలాంటి ఆటంకం కలగకుండా జిల్లా పోలీసు యంత్రాంగ ఆదేశాలతో మడకశిర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, గుడిబండ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజకుల్లయప్ప, ఏఎస్ఐ రమణ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర - అగళి : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని పంచాయతీ కార్యదర్శి రంగనాధ్ తెలిపారు.స్థానిక ఎస్సీ కాలనీలో మంగళవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులను చేపట్టారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, ఈఓఆర్డి పద్మ,పంచాయతీ కార్యదర్శి రంగనాథుల ఆధ్వర్యంలో కార్మికులు మురికి కాలువను శుభ్రం చేశారు, అగళి గ్రామపంచాయతీలో అన్ని మురికి వాడాలను కూడా శుభ్రం చేస్తున్నట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.